# మీరు గర్భవతిగా ఉన్నప్పుడు హెపటైటిస్ B ఉంటే, మీ శిశువు ఆరోగ్యాన్ని, మీ ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి



**హెపటైటిస్ B అనేది ఒక తీవ్రమైన వ్యాధి. ఇది మీ చిన్నారిని జీవితాంతం వెంటాడవచ్చు. మీరు గర్భవతిగా ఉన్నప్పుడు మీకు హెపటైటిస్ B ఉంటే, ప్రసవ సమయంలో మీ రక్తాన్ని తాకడం ద్వారా మీ నవజాత శిశువుకి ఆ వైరస్ సోకే అవకాశం ఉంది. మీ చిన్నారికి ఇన్ఫెక్షన్ సోకకుండా ఉండడానికి, మీరు మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి గర్భం ధరించిన ప్రారంభంలోనే మీ ఆరోగ్య సంరక్షణ ప్రొవైడర్‌ను సంప్రదించి హెపటైటిస్ B గురించి వారితో మాట్లాడండి.**

**గర్భధారణ సమయంలో అలాగే ఆ తర్వాత మీ సంరక్షణను, మీ శిశువు సంరక్షణను ట్రాక్ చేయడానికి ఈ చార్టుని ఉపయోగించండి!**

## తల్లి కోసం

### గర్భధారణ సమయంలో

- ✓ హెపటైటిస్ B నుండి రక్షణ కోసం మీరు గర్భం ధరించిన ప్రారంభంలోనే ఆరోగ్య సంరక్షణ ప్రొవైడర్‌ను సంప్రదించి మీలో హెపటైటిస్ B వైరస్ స్థాయిని, మీ కాలేయం పనితీరును తెలుసుకోండి.
  - అవసరమైతే, హెపటైటిస్ B ఔషధాలను తీసుకోమని మీ ఆరోగ్య సంరక్షణ ప్రొవైడర్ మీకు చెప్పవచ్చు.

### ప్రసవ సమయంలో

- ✓ మీకు హెపటైటిస్ B ఉందనే విషయం హాస్పిటల్లోని సిబ్బందికి చెప్పడం మర్చిపోకండి.
- ✓ మీకు హెపటైటిస్ B ఉందనే విషయం మీ శిశువుకి సంరక్షణ అందించే ఆరోగ్య సంరక్షణ ప్రొవైడర్‌కు చెప్పడం మర్చిపోకండి.

### శిశువు జన్మించిన తర్వాత

- ✓ 1- 2 నెలల్లో, హెపటైటిస్ B సంరక్షణ కోసం మీ ఆరోగ్య సంరక్షణ ప్రొవైడర్‌ను మళ్లీ కలవండి.
  - మీకు గర్భధారణ సమయంలో చికిత్స ప్రారంభించి ఉంటే, ఇలా చేయడం చాలా ముఖ్యం.
- ✓ కనీసం 6 నెలలకు ఒకసారి హెపటైటిస్ B స్థితి గురించి తెలుసుకోవడానికి, మీ ఆరోగ్య సంరక్షణ ప్రొవైడర్‌ను సంప్రదించండి.

**మీరు గర్భవతిగా ఉన్న సమయంలో మీ భాగస్వామి అలాగే మీతో కలసి నివసించేవారు హెపటైటిస్ బి పరీక్ష చేయించుకొని వ్యాక్సిన్ వేయించుకునేలా చూడండి.**

## శిశువు కోసం

### ప్రసవ సమయంలో

ఇన్ఫెక్షన్ నుండి రక్షణ కోసం పుట్టిన 12 గంటల లోపల శిశువుకు 2 షాట్లు ఇవ్వాలి:

- ✓ హెపటైటిస్ B ఇమ్యూన్ గ్లోబులిన్ (HBIG) ఒక షాట్
- ✓ హెపటైటిస్ B వ్యాక్సిన్ 1వ షాట్

### 1-2 నెలలు

- ✓ మీ శిశువుకు 2వ హెపటైటిస్ B వ్యాక్సిన్ ఇవ్వాలి.

### 6 నెలలు

- ✓ మీ శిశువుకు 3వ హెపటైటిస్ B వ్యాక్సిన్ ఇవ్వాలి.

### 9-12 నెలలు

- ✓ మీ శిశువు హెపటైటిస్ B స్థితిని తెలుసుకోవడానికి, మీ శిశువుకు ఉన్న రక్షణ స్థాయిని అంచనా వేయడానికి ఒక రక్త పరీక్ష చేయించాలి.

### పాలిచ్చే సమయంలో

- ✓ తల్లిపాలు ఇవ్వడంలో మద్దతు గురించి, శిశువు మీ రక్తాన్ని తాకే అవకాశం తగ్గేలా చనుమొనల్లో పగుళ్లు లేదా రక్తస్రావం రాకుండా చేయడానికి ఏమి చేయాలి అనే దాని గురించి మీ ఆరోగ్య సంరక్షణ ప్రొవైడర్‌తో మాట్లాడండి.
- ✓ ప్రసవ సమయంలో, నవజాత శిశువుకి హెపటైటిస్ B వ్యాక్సిన్ అలాగే హెపటైటిస్ B ఇమ్యూన్ గ్లోబులిన్ ఇచ్చి ఉంటే, తల్లిపాల ద్వారా, తల్లి-నుండి-బిడ్డకు హెపటైటిస్ B సంక్రమించే ప్రమాదం చాలా తక్కువగా ఉంటుంది. మీ శిశువుకి ఈ షాట్‌లు ఇచ్చి ఉంటే, తల్లిపాలు ఇవ్వడం సురక్షితం.

Hep B Hub
doh.wa.gov/hepbhub

Washington State Department of Health

DOH 420-441 October 2022 Telugu

ఈ పత్రాన్ని మరొక ఫార్మాట్‌లో అభ్యర్థించడానికి, 1-800-525-0127 కు కాల్ చేయండి. బధిరులైన లేదా వినికిడి లోపం ఉన్న వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా civil.rights@doh.wa.gov కు ఇమెయిల్ పంపండి.

North East Medical Services, www.nems.org నుండి తీసుకున్నారు.